# ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం। 15। అక్టోబరు। 2025 పేజీలు 5


3



## 21 నుంచి పోలీస్ సంస్మరణ వారోత్సవాలు

## కూతురిపై లైంగికదాడి కేసులో తండ్రికి ఏడు సంవత్సరాల జైలు

5



# భూభారతి దరఖాస్తులపై ప్రత్యేక డ్రైవ్

4

వారంలోగా పరిష్కారం చూపాలి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



# సా..గుతున్న పనులు

జాతీయ రహదారి 765 డీ విస్తరణ

కొరవడిన పర్యవేక్షణ

ఉదాసీనంగా వ్యవహరిస్తున్న అధికారులు

2

# ఏడాది గడుస్తున్నా సా..గుతున్న పనులు

### జాతీయ రహదారి 765 డీ విస్తరణ

### కొరవడిన పర్యవేక్షణ

### ఉదాసీనంగా వ్యవహరిస్తున్న అధికారులు




నాగిరెడ్డిపేట్,అక్టోబర్14(ప్రజాజ్యోతి):

నాగిరెడ్డిపేట్ మండలం ధర్మారెడ్డి గ్రామంలో చేపట్టిన జాతీయ రహదారి 765 డి విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రహదారికి రెండు వైపుల సర్వీస్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. ఏడాది గడుస్తున్నా రోడ్డు పనులు ఇంకా కంకర దశలోనే ఉన్నాయి. అది కూడా రోడ్డుకు ఇరువైపులా సగం వరకే వేశారు. అలాగే ప్రధాన రహదారిపై గల డ్రైనేజి,సర్వీస్ రోడ్డులు, కల్వర్టుల నిర్మాణాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. పనులు పర్యవేక్షించాల్సిన అధికారులు ఉదాసీనంగా వ్యహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొన సాగుతున్న పనులు నాసిరకంగా ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ధర్మారెడ్డి వద్ద రోడ్డు పనులు వేగవంతం చేయాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని వేడుకుంటున్నారు.

# విద్యార్థులకు అవగాహన

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 14 (ప్రజా జ్యోతి)

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం నిజామాబాద్ రూరల్ సిరికొండ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించిన ఎస్సై జె రామకృష్ణ. ఈకార్యక్రమంలో ప్రతిభ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్సై విద్యార్థులతో, పోలీస్ శాఖలో అమరవీరుల త్యాగాలను వివరించారు. పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిర్వహణలో భాగంగా త్యాగం చేయడం జరిగిందని, వారి త్యాగం వలనని నేడు శాంతియుత వాతావరణం నెలకొన్నదని ప్రజలు కూడా శాంతియుతంగా ఉంటున్నారని వారి త్యాగాలను గుర్తు చేసుకోవడంలో భాగంగా ఈ పోలీస్ సంస్కరణ వారోత్సవాలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. అనంతరం స్టేషన్‌లోని ప్రతి విభాగం గురించి విద్యార్థులకు అవగాహన కలిగేలా వివరణ ఇచ్చారు. రిసెప్షన్, పోలీస్ లాక్-అప్, రికార్డులు, క్రైమ్ సెక్షన్, వాటి పని తీరులు తదితర వివరాలను వివరంగా తెలియజేశారు. పోలీస్ శాఖలోని భద్రతా విధులు, మహిళల రక్షణలో పోలీసుల పాత్ర, 100, 112 వంటి అత్యవసర సేవల గురించి విద్యార్థులకు వివరించారు. నేరాన్ని నివారించడంలో ప్రజల భాగస్వామ్యం అవసరం అని, యువతలో చట్టంపట్ల అవగాహన పెంచడం చాలా అవసరమని తెలిపారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఎస్సై సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చట్టంపట్ల గౌరవం పెంచడంతో పాటు పోలీస్ వ్యవస్థపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జె రామకృష్ణ పోలీస్ సిబ్బంది. ప్రతిభ హై స్కూల్ ప్రిన్సిపల్ సుంకం హరీష్, హెడ్మాస్టర్ అశోక్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విలేకరులపై దురుసు ప్రవర్తన సరికాదు

### ఆ కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐకి వినతి



ఆర్మూర్, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి)

ఆర్మూర్, జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించిన కానిస్టేబుల్ పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆర్మూర్ ప్రెస్ క్లబ్, నవనాథపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు.ఆర్మూర్ పట్టణానికి చెందిన జర్నలిస్టులపై పోలీస్ కానిస్టేబుళ్ళు, సిబ్బంది వైఖరి మార్చుకునే విధంగా ఎస్హెచ్ఓ చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ సిబ్బంది దినేష్, అశోక్ జర్నలిస్టుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అవహేళన చేస్తున్నారని, కావాలని ప్రెస్ క్లబ్ సభ్యుల వాహనాలకు జరిమానాలు వేస్తున్నారని, పద్ధతి మార్చుకోకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని జర్నలిస్ట్ సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చౌల్ సందీప్, నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పొర్దెం, ఆర్మూరు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు పద్మారావు, సీనియర్ జర్నలిస్టులు సాత్పూతే శ్రీనివాస్, రాజేశ్వర్ గౌడ్, పుట్టి మురళి, నరేందర్ మనోహర్, క్రాంతి కుమార్, చరణ్ గౌడ్, మహిపాల్, గణేష్, సురేందర్ గౌడ్, గణేష్ గౌడ్, అరుణ్, చిరంజీవి, సురేష్, సురేష్ బాబు,అశోక్, చేతన్,కిరణ్,దినేష్,యఫై,రితీష్,రాకేష్, వెంకటేష్ గుప్తా, తదితరులు ఉన్నారు.

# రోడ్డుకు మరమ్మతులు





రామారెడ్డి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలోని గంగమ్మ వాగు బ్రిడ్జి వద్ద ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రోడ్డు గుంతలమయం కావడం వలన ప్రయాణికులకు, వాహనాలకు, ఇబ్బందులు కలుగుతున్న సందర్భంగా జెసిబి, ట్రాక్టర్ తో రామారెడ్డి ఆటో యూనియన్ సంఘ సభ్యులు, నామాల శంకర్ స్వచ్ఛంద సేవకు ముందుండి గుంతలను పూడ్చి రోడ్డు చదును చేయించడం జరిగింది. ఈ యొక్క స్వచ్ఛంద కార్యక్రమానికి వాహనచోదకులు, ప్రజలు అభినందించారు.



# ఆర్థిక సాయం

రామారెడ్డి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బెస్త గంగయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు.పేదవారికి అండగా ఫౌండేషన్ నిలుస్తుందని పేర్కొన్నారు. బెస్త చిన్న గంగయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని రూ. 5వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వామి గౌడ్,మైసాగౌడ్, చిన్న గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సమావేశానికి తరలిన నాయకులు



రామారెడ్డి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)

జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ సమావేశానికి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం తరలి వెళ్లారు. సమావేశం నీ ఉద్దేశించి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన జడ్పిటిసిలు పార్టీ మారిన, జిల్లా పరిషత్ మాజీ ఫోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి,కల్వకుంట్ల కవిత పిలిచి పార్టీ మారాలని కోరిన, సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ మారని కరుడుగట్టిన కాంగ్రెస్ వాదని అభివర్ణించారు. కార్యక్రమంలో అబ్జర్వర్ రాజపాల్ కరోలా, కైలాస్ శ్రీనివాస్, సమావేశంలో పాల్గొన్నారు.కార్యక్రమానికి వెళ్లిన వారిలో సొసైటీ చైర్మన్ స్వామి గౌడ్, రగోతం రెడ్డి,రెడ్డి నాయక్, బండి ప్రవీణ్,దుంపల బాలరాజు,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# మండల సమైక్య పుస్తకాల తనిఖీ

సదాశివనగర్ అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)

సదాశివనగర్ మండల సమైక్యలో జరుగుతున్న ఇంటర్నల్ ఆడిట్ ను డిపిఎం రాజయ్య పుస్తకాలను పరిశీలించి తనిఖీ నిర్వహించారు. ఏప్రిల్ 2025 నుండి 30 సెప్టెంబర్ 20 25 వరకు మండల సమైక్యలో జరిగిన ఆర్థిక లావాదేవీలను ఇంటర్నల్ ఆడిటర్లు మురళి మాణిక్ రావు ఆడిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఎం రాజయ్య. మాట్లాడుతూ.. మండల సమైక్య ఆర్థిక లావాదేవీలు సక్రమంగా నిర్వహించాలని జమ, ఖర్చులకు సంబంధించి ప్రతిదానికి బిల్లులు సమర్పించాలని మండల సమైక్య అకౌంటెంట్ రమేష్ ను ఆదేశించారు.

మండల సమైక్య నుంచి తీసుకున్న సిఐఎఫ్ అప్పులు ప్రతినెల చెల్లించాలని కోరారు. మండల సమైక్య పుస్తకాలను ఇంటర్నల్ ఆడిటర్లు శ్రీ మురళి మాణిక్ రావు ఏప్రిల్ 2025 నుండి 30 సెప్టెంబర్ 2005 వరకు ఆడిట్ చేయడం జరిగింది. పలు రకాల సూచనలు సలహాలు చేస్తే పుస్తకాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆడిటర్ మురళి కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అకౌంటెంట్ రమేష్, సీసీలు అంజయ్య, భూమయ్య, నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు



# 21 నుంచి పోలీస్ సంస్మరణ వారోత్సవాలు

## పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 14 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిర్వహణలో భాగంగా త్యాగం చేయడం జరిగిందని, వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొన్నదని . ప్రజలు కూడా శాంతి యుతంగా ఉంటున్నారని, వారి త్యాగలను గుర్తు చేసుకోవడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశాల మెరకు తేది: 21-10-2025 నుండి తేది: 31-10-2025 వరకు నిజామాబాద్ కమిషనరేటులోని నిజామాబాద్, ఆర్మూర్,బోధన్, డివిజన్ ల పరిధిలలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో పోలీస్ వారోత్సవాలు నిర్వహిస్తారని, 21 నుండి 31 వరకు ప్రతిరోజు ఒక కార్యక్రమం ఉంటుందని కమిషనర్ పి సాయి చైతన్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 20-10-2025 నాడు జనరద్దీ గల ప్రదేశాలలో, ఆర్.టి.సి బస్టాండ్లలో, రైల్వే స్టేషన్స్ యందు బ్యానర్స్, హోర్డింగ్స్, పోస్టర్ లు ఏర్పాటు చేయడం. 21-10-2025 నాడు అమరవీరుల దినోత్సవ కార్యక్రమం పోలీస్ హెడ్ క్వార్టర్స్ యందు ఉదయం 8 గంటలకు నిర్వహిస్తారు.తేది: 22-10-2025 నాడు అమరవీరుల కుటుంబాలను పరమర్శించడం జరుగుతుందని ఇది నిజామాబాద్ డివిజన్ లో మాత్రమే అని అన్నారు. 23-10-2025 నాడు



వ్యాసరచన పోటీలు ( తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ లో) విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఆన్లైన్ లో వ్రాయాలి అంశము : డ్రగ్స్ నిర్వహణ నివారణలో పోలీసుల పాత్ర, విధ్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు.షార్ట్ ఫిలిమ్స్ కాంపిటేషన్ (3 నిమిషాల విడిదిగలవి ).

ఫోటో గ్రాఫి కాంపిటేషన్. 24-10-2025 నాడు అమరవీరుల కుటుంబాలను పరమర్శించడం ఆర్మూర్, బోధన్ డివిజన్ ల లో మాత్రమే పరమశిస్తారు. 25-10-2025 నాడు సైకిల్ ర్యాలీ మరియు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ (డిచ్ పల్లి నుండి పోలీస్ హెడ్ క్వార్టర్స్ వరకు ).26-10-2025 నాడు వ్యాస రచన పోటీలు (తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూలో ).క్యాటగిరి 1 లో కానిస్టేబుల్ నుండి ఎ.ఎస్.ఐ వరకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి.అంశం : పని ప్రదేశంలో లింగ వివక్షత. క్యాటగిరి 2 లో ఎస్.ఐ నుండి ఆ పై స్థాయి వరకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి.అంశము: నేల స్థాయి పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం. 27-10-2025 నాడు నిజామాబాద్ డివిజన్ లో కొన్ని కాలనీలలో, కొన్ని గ్రామాలలో ప్రజలకు ఎమి అవసరమో వాటిని గుర్తించడం జరుగుతుంది. 28-10-2025 నాడు ఆర్మూర్, బోధన్ డివిజన్ లో కొన్ని కాలనీలలో, కొన్ని గ్రామాలలో ప్రజలకు ఎమి అవసరమో వాటిని గుర్తించడం జరుగుతుంది. 29-10-2025 నాడు పోలీస్ హెడ్ క్వార్టర్స్ యందు రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహిస్తారు. 30-10-2025 నాడు ఆన్లైన్ ద్వారా ఓపెన్ హౌజ్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. 31-10-2025 నాడు క్యాండిల్ ర్యాలీ కార్యక్రమం గాంధీ చౌక్ నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు నిర్వహిస్తారు.

---

# మూగ రోదన

## వెటర్నరీ డాక్టర్ను నియమించరూ...

### అందుబాటులో ఉండని పశువైద్యశాల సిబ్బంది

### ఎప్పుడు చూసినా దవాఖానకు తాళం

నిజామాబాద్ రూరల్:
అక్టోబర్, 14 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గల పశువైద్యశాల ఎప్పుడు చూసినా తాళం వేసి ఉంటుంది. సోమవారం ఉదయం తాళం వేసి ఉంది. మంగళవారం కొందరు రైతులు పాలిచ్చే బర్లు వాటి ఆరోగ్యం బాగోలేదని పశువుల ఆసుపత్రికి తీసుకురాగా తాళం వేసి ఉండడంతో కోపద్రకులయ్యారు. ఎప్పుడు చూసినా ఉదయం నుండి తాళం వేసి ఉంటుంది డాక్టర్ గాని సిబ్బంది ఎవరు లేరు. సిరికొండ పశువైద్యశాలకు ఇన్చార్జి డాక్టర్ ఉన్నారు. ఎప్పుడు వస్తారో తెలియదు అని రైతులు అంటున్నారు. సిరికొండకు పర్మినెంట్ డాక్టర్ ను ఇవ్వాలి అని రైతులు డిమాండ్ చేస్తున్నారు. గొల్ల కురుమలు పాడి గేదెలు సిరికొండకు ఎక్కువగా ఉంటాయి. వీటిని చూడాలంటే పర్మినెంట్ డాక్టర్ అవసరం ఎప్పుడు అందుబాటులో ఉండాలి పశువులు, గొర్లు, మేకలు, నిత్యం పశువుల ఆసుపత్రికి తీసుకువస్తుంటారు. ఇక్కడ మాత్రం డాక్టర్ గాని వారి సిబ్బంది గానీ ఉండడం లేదు. వారిపై తగు చర్యలు తీసుకోవాలని పాడు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. గత సంవత్సరం నుండి డాక్టర్ లేక సీనియర్ కాంపౌండర్ అటెండర్ లతో కాలం వెలదీస్తున్నారు. డాక్టర్ లేకపోవడంతో పశువులకు సకాలంలో వైద్యం అందగా పశువులు చనిపోయే అవకాశం ఉందని వెంటనే డాక్టర్ ను నియమించాలని మాజీ సర్పంచ్ ఏన్నం రాజారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై ఇన్చార్జి డాక్టర్ ను వివరణ కోరగా సిబ్బందిపై తగు చర్యలు తీసుకుంటానని అన్నారు.





# భూభారతి దరఖాస్తులపై ప్రత్యేక డ్రైవ్

## వారంలోగా పరిష్కారం చూపాలి

### కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 14. (ప్రజాజ్యోతి)
మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మహమ్మద్ నగర్, బిచ్కుంద, గాంధారి, లింగంపేట మండలాల తహసిల్దార్లతో సమావేశం నిర్వహించి భూభారతి పెండింగ్ దరఖాస్తుల ప్రగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎదుర్కొంటున్న ప్రజల భూ సమస్యను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించి సంబంధిత రైతులకు న్యాయం చేయవలసిన బాధ్యత అధికారుల పైన ఉన్నదని అన్నారు. వెంటనే ప్రత్యేక డ్రైవర్ నిర్వహించి మీ మండలాల్లో ఉన్న భూభారతి దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన వారం రోజుల్లోగా పరిష్కరించాలని తహసిల్దార్లను ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారం త్వరగా జరిగేలా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ మరియు సంబంధిత ఆర్డీవోలను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, కలెక్టరేట్ సూపరెంటిండెంట్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 14. (ప్రజాజ్యోతి)
మంగళవారం కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వెనుకబడి ఉన్న బాన్సువాడ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాన్సువాడ మండలంలో 446 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా వాటిలో కేవలం 169 ఇలా నిర్మాణాలు మాత్రమే ఇప్పటివరకు ప్రారంభమవడం సరికాదని ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టి మండలంలో ఇంకా నిర్మాణం ప్రారంభంగాని 227 ఇండ్ల నిర్మాణాలకు మార్కౌట్ ఇచ్చి వెంటనే ప్రారంభించాలని అన్నారు. అలాగే బేస్మెంట్ వరకు పూర్తయిన 73 ఇండ్లు, రూమ్ లెవెల్ వరకు పూర్తయిన 22 ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తయ్యేలా ప్రత్యేకంగా పనులు నిర్వహించాలని పిడి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డిని ఆదేశించారు.
ఈ సమావేశంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడిస్ చందర్ నాయక్, డిపిఓ మురళి, బాన్సువాడ మండల హౌసింగ్ మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ కళాబృందం అవగాహన

కామారెడ్డి రూరల్ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి లో రోడ్డు ప్రమాదాలు మూఢనమ్మకాలు సేమాలు మోసాలు యువత పేడదారి సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం కామారెడ్డి జిల్లా సూపర్డెంట్ పోలీస్ ఎం రాజచంద్ర ఐపీఎస్ గారి ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సబ్ ఇన్స్పెక్టర్ భువనేశ్వర్ రావు గారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 షి టీం నెంబర్ 871 26 8609400 కాల్ చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణ డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్ఫోన్ డ్రైవ్ మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పేడదారి పట్టదని మానవ అక్రమ రవాణా అవగాహన కల్పించారు మహిళలు చిన్నపిల్లలపై జరుగు అచ్చ నేరాలు బాల్యవివాహాలు మరియు చిన్నపిల్లలపై జరిగే లైంగిక నేరాల పట్ల యువకులు తల్లిదండ్రుల పట్ల మాట వినాలని వారిని గౌరవించాలని సెల్ఫోన్ యూట్యూబ్ ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి శేషారావు టిసిఎస్ ప్రభాకర్ సాయిలు పాటల మాటల ద్వారా అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమంలో దేవునిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఏ భువనేశ్వర్ రావు గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు గ్రామ పెద్దలు కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేష్ ప్రశాంత్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు




## 16న బీసీల ధర్నా



బిక్కనూరు, అక్టోబర్ 14( ప్రజాజ్యోతి)
భిక్కనూరు పట్టణంలోని చౌరస్తా వద్ద 16న బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుందని,బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సాప శివ రాములు తెలియజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి కాలయాపన చేస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీలలోని అన్ని కులాల వారు ఏకతాటిపైకి వచ్చి సమస్యను జటిలం చేసి, మన హక్కులను మనం సాధించుకోవాల్సిన సమయం వచ్చిందని, కాబట్టి బీసీ లందరూ గురువారం 16న జరిగే ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై హక్కుల సాధనకు కృషి చేయాలని ఆయన తెలిపాడు.



## దుబ్బాతాండ నూతన అభివృద్ధి కమిటీ ఎన్నిక

గాంధారి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని నేరల్ గ్రామపంచాయతీ పరిధిలో గల దుబ్బాతాండ గ్రామంలో నూతన గ్రామ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బర్దావల్ నానాక్ సింగ్, మాలోత్ బాలు, ఉపాధ్యక్షులుగా బర్దావల్ సాయి మాల్, కాట్రోత్ మంగ్యా, బామన్ హజార్ మాల్ బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన కార్యదర్శులుగా రాథోడ్ ఛత్రు, మంజ సర్దార్, దేవసోత్ శ్రావణ్, కోశాధికారులుగా బాదావత్ రాజు, పడవల్ హరి సింగ్, సలహాదారులుగా రాథోడ్ దేవి సింగ్, పడవల్ భిక్య, క్యాషియర్గా భామన్ భార్మల్, మాలోత్ గోపాల్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో బర్దావల్ కోకోల్ దాస్, భామన్ నారాయణ, మాలోత్ రాతి రామ్, మాలోత్ నన్య, మంజ చందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దల సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేయడం జరిగింది.

## డ్రై డే ఫీవర్ సర్వే





భిక్కనూరు, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)
భిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోగల గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ మరియు వైద్యశాఖ అధికారి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు వైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో అవసరం ఉన్నవారికి మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వైద్య విస్తరణాధికారి వెంకటరమణ పర్యవేక్షించారు. ఇందులో ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులకు ఆహ్వానం

ఎల్లారెడ్డి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఆంగ్ల అతిథి అధ్యాపకురాల పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మంగళవారం పాఠశాల ప్రత్యేకాధికారిణి వీణ బాయి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అధ్యాపకురాలు ఈనెల 16వ తేదీ వరకు విద్యా అర్హత ధ్రువీకరణ పత్రాలు పాఠశాలలు అందజేయాలని చెప్పారు. అర్హులైన అధ్యాపకురాలు పీజీసీఆర్టీ ఇంగ్లీష్ సబ్జెక్టులో ఎంఏ, బీఈడీ విద్య అర్హత కలిగి ఉండాలన్నారు. మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

## సామాన్యుడి పోరాటానికి దక్కిన ప్రతిఫలం




భిక్కనూరు, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు పట్టణంలో ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా గిద్ద హరిజనవాడకు వెళ్లే దాషనమ్మకుంట కట్ట రోడ్డు తెగిన విషయం పట్ల సెప్టెంబర్ 15న కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం ప్రతినిధి గంగల రవీందర్ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ నీ కలిసి వినతి పత్రాన్ని సమర్పించాడు. ఈ సందర్భంగా గంగల రవీందర్ మాట్లాడుతూ గత కొంతకాలంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నానని, తన పోరాటంలో "ప్రజాజ్యోతి" పత్రిక పాత్ర కీలకమని గతంలో కొన్ని ప్రజా సమస్యలను అధికారులు పరిష్కరించారు అని, ఇలా ప్రజా సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్నందుకు భిక్కనూరు ప్రజల తరపున కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశాడు.


ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
16 Sep 2025 - Page 4

### మరమ్మతులకు నోచని దాషనమ్మ కుంట రోడ్డు

భిక్కనూరు, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి). బిక్కనూరు పట్టణంలోని గిద్దహరిజనవాడకు వెళ్లే దారి ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో దాషనమ్మకుంట కట్ట రోడ్డు పూర్తిగా ధ్వంసమై, గిద్ద హరిజనవాడకు వెళ్లే మార్గం పూర్తిగా ధ్వంసం అయిపోయింది.ఆ కాలనీకి వేరే మార్గం లేకపోవడంతో రవాణా సౌకర్యాలు మరియు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని, పట్టణానికి కాస్త దూరంగా ఉండడంతో వారాంతపు సంతకు కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉన్నామని, కాలనీవాసులు మరియు సామాజిక కార్యకర్తలు కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి ద్వారా వినతిపత్రం సమర్పించారు.అందులో ముఖ్యంగా ప్రజల కనీస అవసరాలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం ప్రతినిధి గంగల రవీందర్ మరియు కాలనీవాసులు కామారెడ్డి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది.

# ఎల్లారెడ్డి పెద్ద చెరువులో వ్యక్తి గల్లంతు

ఎల్లారెడ్డి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ శివారులోని పెద్ద చెరువులో మంగళవారం సాయంత్రం ఓ వ్యక్తి గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ తాండా కు చెందిన రుడావత్ గణేష్ (50) అనే వ్యక్తి చేపలు పట్టడానికి చెరువులో దిగి ఈత కొట్టుకుంటూ కొద్ది దూరం వెళ్ళి నీళ్ళ మధ్యలో లోతులేని ప్రాంతంలో నిలబడి చేపలు పట్టే క్రమంలో మరి కొంత దూరం వెళ్ళి తిరిగి ఒడ్డుకు వచ్చే సమయంలో నీటిలో మునగడాన్ని గమనించిన చెరువు కట్టపై ఉన్న వారు కేకలు వేయడంతో, అదే సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు గమనించి వెంటనే తాళ్ళ సహాయంతో నీటిలో దిగి ఈదుకుంటూ మునుగుతున్న గణేష్ ను కాపాడే ప్రయత్నం చేశారు. అతన్ని దగ్గరికి చేరుకునే సమయంలోనే గణేష్ వారి కళ్లెదుటే కొద్ది దూరంలో మునిగి గల్లంతయ్యాడు. వెంటనే పోలీసులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఇంచార్జి ఫైర్ అధికారి వినోద్ అధ్వర్యంలో ఫైర్ సిబ్బంది తెప్ప సహాయంతో మునిగిన ప్రాంతంలో గాలించినా గణేష్ శవం లభ్యం కాలేదు. చీకటి పడటంతో గాలింపు ఆపేసి, తెల్లవారు జామున శవం తేలిన తర్వాత మృత దేహాన్ని వెలికి తీయడం జరుగుతోందని, పోలీసులు తెలిపినట్లు స్థానికులు తెలిపారు. పెద్ద చెరువు కట్ట వద్ద పెద్ద సంఖ్యలో జనాలు గాలింపు చర్యలను తిలకించడంతో ఎస్ఐ 2 సుబ్రహ్మణ్య చారి కట్టపై ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా పోలిసులతో ట్రాఫిక్ క్లియర్ చేయించారు.

## మహిళలకు అండగా షీటీం



ఎల్లారెడ్డి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ): విద్యార్థినీలకు, మహిళలకు షీటీం అండగా ఉంటుందని షీటీం కానిస్టేబుల్ శ్రీశైలం, సుప్రజా అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మంగళవారం షీటీంపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోకాని ఇతర ప్రాంతాల్లో గాని మహిళల పట్ల, బాలికల పట్ల ఆకతాయిలు ఇబ్బందులకు గురి చేస్తే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రయాణ సమయంలో టీ షేప్ యాప్‌ను ఉపయోగించాలన్నారు. సమాజంలో ఎక్కువగా తెలిసినవారితోనే ఎక్కువగా వేధింపులకు గురవు తున్నారని అలాంటి సమయంలో పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ క్రైం జరిగినప్పుడు 1930 ఫిర్యాదు సమాచారం అందించాలని ఇతర ఇబ్బందులు కలిగినప్పుడు వందకు డయల్ చేయాలని, మహిళల రక్షణ కోసం 8712686094 సమచారం అందిస్తే బాధితులకు అండగా ఉండి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కన్న కూతురిపై లైంగికదాడి కేసులో తండ్రికి ఏడు సంవత్సరాల జైలు

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ) కన్న కూతురిపై లైంగిక దాడి చేసిన నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 30,000 జరిమానా విధించింది.ఈ కేసులో బాన్సువాడ పోలీసుల వేగవంత మైన దర్యాప్తు,ప్రాసిక్యూషన్ సమర్థవంతమైన వాదనల ఫలితంగా,ఏడాది లోపే న్యాయం సాధ్యమైంది.జనవరి 21,2025 రోజున పాఠశాల హెడ్‌మాస్టర్ .. బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు.వివరాల ప్రకారం, పాఠశాల సంక్రాంతి సెలవుల అనంతరం హాస్టల్‌కు ఆలస్యంగా చేరిన ఒక విద్యార్థిని తన క్లాస్ టీచర్‌కి తన తండ్రి సెలవుల సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్నపుడు లైంగికంగా వేధించా డని తెలిపింది.ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు %జతీ. చీశీ: 26/2025, ూజ చీశీ%: 49/2025 కింద బి ఎన్ ఎస్ సెక్షన్ 65(2)(%దీ%) మరియు పి ఓ సి ఏస్ ఓ చట్టంలోని సెక్షన్ 5(%ఎ)(అ) తీ/ష% 6 ప్రకారం కేసు నమోదు చేశారు.దర్యాప్తులో కుటుంబ సభ్యులు,గ్రామస్థుల వాంగ్మూలాలతో పాటు వైద్య ఆధారాలు సేకరించి,నిందితుడిపై అభియోగ పత్రం దాఖలు చేశా రు.కేసు విచారణలో సాక్ష్యాలు, వైద్య నివేదికలను సమీక్షించిన జిల్లా న్యాయమూర్తి సి హెచ్. వి ఆర్ ఆర్ వర ప్రసాద్ ....నిందితుడు దోషిగా నిర్ధారించి ఏడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.30,000 జరిమానా విధిస్తూతీర్పుఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర మాట్లాడుతూ,నేరం చేసినవారు ఎవరైనా సరే చట్టం నుండితప్పించుకోలేరన్నారు.బాధితులకు న్యాయం అందించడంలో పోలీస్, ప్రాసిక్యూషన్ శాఖలు వ్యూహాత్మకంగా వ్యవహరించి వేగవంతమైనతీర్పుసాధించాయి,అని అన్నారు.ఈ కేసును సమర్థవంతంగా పరిశోధించిన అప్పటి డి ఎస్ పి టి.సత్యనారాయణ, ప్రాసిక్యూషన్ తరఫున వాదించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు, ప్రస్తుత డి ఎస్ పి యం. విట్టల్ రెడ్డి, ఏ ఎస్ ఐ రామేశ్వర్ రెడ్డి,కోర్ట్ కానిస్టే బుల్ జి.సాయిలను ఎస్పీ అభినందించారు.